కేటీఆర్, వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా సెల్ ఫోన్ల పంపిణీ

ఇళ్ళంతకుంట, జూలై 22 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మరియు పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ముందస్తు జన్మదిన సందర్భంగా జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ 120 మంది సభ్యులకు స్మార్ట్ ఫోన్లను పంపించడం జరిగింది.కేటీఆర్ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలకు శాతవాహన లైన్స్ క్లబ్ చైర్మన్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు కేటీఆర్,వినోద్ కుమార్ జన్మదిన వేడుక సందర్భంగా సిరిసిల్ల జిల్లా చేర్లవంచ గ్రామం లోని సీనియర్ సిటిజనులకు ఏమైనా సాయం కావాలని సెల్ ఫోన్స్ ఇస్తే బాగుంటుందనీ జక్కుల నాగరాజు కోరడంతో వెంటనే ఒప్పుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ట్రస్మ అధ్యక్షులు శేఖర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ లాంటి గొప్ప నాయకుడు దొరకడం మన తెలంగాణ ప్రజల అదృష్టవంతుడు అందులో సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలు ఇంకా అదృష్టవంతులని సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశంలో నెంబర్ వన్ ఆదర్శ నియోజవర్గం లాగా ఉందని తెలంగాణ రాష్ట్రానికి వేలాది కంపెనీలను తీసుకొచ్చి లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తున్నారు దేశం యువకులంతా కూడా కేటీఆర్ వైపు చూస్తున్నారు అన్నారు.

బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.పార్లమెంట్లో కొట్లాడి కొత్తపెల్లి టు మనోహరాబాద్ రైల్వేను సాంక్షన్ చేయించాడు. కరీంనగర్ కి నాలుగు జాతీయ రహదారులను తీసుకువచ్చాడు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గొప్ప గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్న తన మాటలతో పార్లమెంటును గడగడలాడించాడు. పార్లమెంట్లో కొట్లాడి తెలంగాణ సాధించిపెట్టాడు మా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ట్రస్మా కు ఏ సమస్య మాకందరికీ ఒక పెద్ద నాలాగా ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారు. మేమందరం ఎప్పుడూ కూడా కేటీఆర్ గారికి వినోద్ కుమార్ కి రుణపడి ఉంటాము రానున్న కాలం కూడా తెలంగాణ ఇంకా అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని కేటీఆర్ నాయకత్వం వినోద్ కుమార్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కేటీఆర్, వినోద్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ట్రస్మా సభ్యులంతా కోరుకుంటున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, ఉప సర్పంచ్ కోగిల్చా బ్రహ్మ, ఎంపిటిసి నలవాల రేణుక జలంధర్ రెడ్డి, బియ్యాల కొండలరావు, కమలాకర్ రావు,నెల్లుట్ల మహేష్ రమేష్ అంజి, సీనియర్ సిటిజన్ పురుషులు మహిళలు పాల్గొన్నారు.

భీమ్ గల్ బస్ డిపో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు

నిజామాబాద్ జిల్లా:జులై 22(వాయిస్ టుడే) బాల్కొండ నియోజకవర్గం భీంగల్ బస్ డిపోను పున:ప్రారంభించేందుకు శనివారం నాడు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,టిఎస్ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ భీంగల్ లోని బస్టాండు మరియు బస్ డిపోను పరిశీలించారు. భీంగల్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న తరుణంలో ఈరోజు బస్ డిపోను పరిశీలించడం ప్రజలందరి హృదయాల్లో ఎంతో సంతోషం నెలకొంది. 1994 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి స్వయంగా వచ్చి భీంగల్ బస్ డిపోను ప్రారంభించారు. 2006 లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూత పడింది.ముఖ్యమంత్రి కేసిఆర్ సహాయ సహకారాలతో ఈరోజు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, టిఎస్ఆర్టిసి చైర్మన్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకొని పున ప్రారంభించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. భీంగల్ బస్ డిపో ప్రారంభంతో నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం మరియు బాల్కొండ నియోజకవర్గం ఆర్మూరు నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం చాలా సులభంగా అవుతుంది. భీంగల్ డిపో పూర్వవైభవం కోసం కృషి చేస్తున్న గౌరవం మంత్రి ప్రశాంత్ రెడ్డి కి టిఎస్ఆర్టిసి చైర్మన్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ కు నిజామాబాద్ జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసి బస్ డిపో ప్రారంభంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, చేయూత సంస్థ అధినేత డాక్టర్ సర్జన్ మధు శేఖర్ భీమ్గల్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు మల్ల లక్ష్మణ్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్ పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కరీంనగర్ 22(వాయిస్ టుడే) రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ లోని స్థానిక తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మేయర్ సునీల్ రావు, జెడ్పీ చైర్మెన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు పూల, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేని మధు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎటు చూసినా వాన కష్టాలే...
కాప్రా సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ వెళ్లిన రాగిడి

చెర్లపల్లి, జులై 22 (వాయిస్ టుడే): గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో కాలనీలన్నీ ఇంకా వరదలోనే ఉన్నాయి, అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, డ్రైనేజీలు పొంగిపొలుతున్నందున, మంచినీటి పైప్లైన్ లో మురుగునీరు చేరుతున్నందున డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబులుతాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాగిడి లక్ష్మారెడ్డి సూచించారు. మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కాప్ర సర్కిల్ ఆఫీస్ కు రోజు వచ్చే పాదచారుల కోసం బెంచిలు ఏర్పాటు చేయడం జరిగింది. మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఆలయాలు, బస్ స్టాపులు, ప్రభుత్వ ఆఫీసులు, పోలీస్ స్టేషన్ లలో ప్రజల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేశామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో అవసరమైన ప్రతి చోట రాబోయే రోజుల్లో మరిన్ని బెంచీలు ఏర్పాటు చేస్తామని ఒక ప్రకటనలో రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో

మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ వంగేటి సంజీవరెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ కప్పర సాయి గౌడ్, స్టార్ రెడ్డి, గుడిసె సాయి గౌడ్ రాంపల్లి సాయి గౌడ్, రాష్ట్ర సేవాదళ్ నాయకులు ఫసియుద్దీన్, చందు యాదవ్, టిల్లు ముదిరాజ్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

కరీంనగర్ 22(వాయిస్ టుడే) రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ లోని స్థానిక తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం మేయర్ సునీల్ రావు, జెడ్పీ చైర్మెన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు పూల, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేని మధు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కార్య నాయక్ మరణం తీరని లోటు ప్రగాఢ సంతాపం ప్రకటించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు మెదక్ పద్మ దేవేందర్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 22, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం నార్సింగ్ మండల%శీ% పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ సొసైటీ చైర్మన్ తౌరియా నాయక్ అకాల మరణం తనను ఎంతో తలచి వేసిందని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నార్సింగ్ మండలంలోని వల్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తౌర్య నాయక్ తో పాటు ఆయన చిన్న కుమారుడు అక్కడికక్కడే మరణించడం జరిగింది. రామాయంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వారి పార్థివ దేహాలను దర్శించి నీవాళ్లు పుట్టి స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగిండన్నారు.. ఆయన అకాల మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటఅన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి కుటుంబీకులకు పరామర్శించారు.. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

విరాళం అందిస్తున్న దాతలు

కోదాడ/ నడిగూడెం: జూలై 22 (వాయిస్ టుడే) నడిగూడెం సాయి మందిరంలో నిర్మిస్తున్న భోజనశాల నిర్మాణం కొరకు మునగాల మండలం నారాయణ గూడెం గ్రామ వాస్తవ్యులు, శ్రీ ఊటుకూరి నాగేశ్వరరావు ఝాన్సీ లక్ష్మీ దంపతులు, రు.51,116/- లు. విరాళమును సాయి ట్రస్ట్ అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య లకు,అందజేసిన సందర్భంగా వారిని అభినందించారు. కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపినారు .వీరు ,శ్రీ సాయి మందిరం ప్రారంభంలో" దుని "నిర్మాణాన్ని సొంత ఖర్చులతో చేపట్టినారు. పలుసార్లు అన్నదాన కార్యక్రమాలకు తమ వంతు సహాయం చేస్తూ ఉన్నారు. కావున వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సిఐగా ప్రమోషన్ పొందిన నడిగూడెం వాసి

కోదాడ/నడిగూడెం,జులై22(వాయిస్ టుడే): నడిగూడెం మండలం వెంకటరామపురం (పెరికగూడెం) గ్రామానికి చెందిన కైగూరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినట్లు శనివారం తండ్రి లింగయ్య తెలిపారు. 2012 బ్యాచ్ కు చెందిన కైగూరి నాగరాజు ప్రస్తుతం హైదరాబాదులోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు, ప్రజా ప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే మల్లన్న యాదవ్ అభినందనలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సొంత గ్రామం నాగరాజుది.

కాంగ్రెస్ పార్టీ లోనే రైతు సంక్షేమం సాధ్యం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కొడిమ్యాల (జూలై 23/23) వాయిస్ టుడే. ఉచిత విధ్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం అని గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం రైతంగానికి దేశంలో ఆబ్బుర పడేలా ఉచిత విధ్యుత్ ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చింది అని ఇప్పుడు అధికారపార్టీ ఉచిత విధ్యుత్ కి పేటెంట్ లా మాట్లాడటం విడ్డురంగా ఉందని కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జీవనరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో విధ్యుత్ బకాయిలు మాఫి చేస్తూ ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్దే అని తెలిపారు. అంతేకాకుండా ఓకే ఓక్క సంతకంతో ఏకమొత్తం లో రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ అని అధికార టి ఆర్ యస్ పార్టీ ఇప్పటివరకు లక్ష రూపాయలు మాఫి చేస్తాం అని చెప్పి ఇప్పటివరకు కేవలం 35 వేయిలు మాత్రమే మాఫి చేసిందని, రుణమాఫీ చెయ్యకపోవడం వలన రైతులకు బ్యాంకులలో కొత్త రుణాలు రావట్లేదని వడ్డీ రాయితీ గురించి ప్రభుత్వం మర్చిపోయిందని, కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు ఎలాంటి రాయితీలు ఇవ్వట్లేదని తెలిపారు. కొడిమ్యాల మండలం లో పొతారం జలాశయం సమస్య ఇప్పటికి పూర్తి కావట్లేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, మాజీ కే, డి, సి, సి, బి డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నాగభూషన్ రెడ్డి,మాజీ సర్పంచ్లు దబ్బు లక్ష్మారెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి,వడ్లకొండ హన్మాండ్లు,రాజమల్లు,వార్డు సభ్యులు చిలువేరీ ప్రసాద్, జితేందర్ రెడ్డి నాయకులు జామల్పూరి రాజేందర్, మాజీ యం. పి. టి. సి లు మర్రిపల్లి శంకర్, చంద్రమోహన్ రెడ్డి,కిసాన్ సెల్ నాయకులు పాశపు కిషన్ రెడ్డి,లింగమూర్తి, ముమ్మడి స్వామి, పిడుగు లక్ష్మారెడ్డి, చిలువేరీ శ్రీను, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల రిలే దీక్షలు

కరీంనగర్ జూలై 22(వాయిస్ టుడే)జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 11 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ స్కూల్స్ లో 40 సంవత్సరాలుగా పని చేస్తున్న స్వీపర్ల రిలే దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండ్రాల రమేష్ మాట్లాడుతూ..సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏవీఎస్ కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వారికి వారి కుంటుబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అర్హత బట్టి వీరికి కూడా పదోన్నతి కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వీరిని బేషరతుగా రెగ్యులర్ చేస్తూ 10వ పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ఎస్డీ అలీం, శంకరయ్య, మోందయ్య, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వేంద్రియానం నయనం ప్రధానం
-ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ మనీషా

కరీంనగర్ జూలై 22(వాయిస్ టుడే)మానవుని అన్ని ఇంద్రియాలలో కన్ను ప్రధానమైందని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ మనీషా అన్నారు. కరీంనగర్ లయన్స్ క్లబ్ సహాయ్ ఆధ్వర్యంలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషా మాట్లాడుతూ..మన శరీర భాగాలలో అతి ముఖ్యమైన భాగం కన్ను అని, కళ్లను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ చిన్న ఇబ్బంది అయినా వెంటనే కళ్ల డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో కంజక్టివిటీస్ తో బాధపడుతున్న 60 మంది విద్యార్థులకు వైద్యసేవలు అందించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. దాదాపు 200 మందికి కళ్ల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ సహాయ అధ్యక్షులు డాక్టర్ ఎల్. రాజభాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ఎమ్ఎల్ఎన్.రెడ్డి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ సతీష్ రెడ్డి, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.ం

మనోహరబాద్ లో ఉపాధి హామీ ప్రజా దర్బార్

మనోహరాబాద్: మెదక్ జిల్లా మనోరాబాద్ మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ దండుపల్లి గ్రామ శివారులోని శుభం ఫంక్షన్ హాల్ లో ఉపాధి హామీ తనిఖీ అధికారులు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా చిన్నపాటి సమస్యలు ఉన్నాయని వాటిని సరిదిద్దుకోవాలని అదనపు డీఆర్డీఏ పీడీ విరోజా ప్రజా దర్బార్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీహరి, జిల్లా క్యూసీ ప్రభాకర్, జిల్లా అంబుర్మెంట్ ప్రభాకర్, ఎస్ఆర్పి ప్రవీణ్ కుమార్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అరుణ, ఈపిడి బాలయ్య, మనోహరాబాద్ ఎంపీడీవో యాదిరెడ్డి, ఏపీవో అదిలక్ష్మీనారాయణ, మండల ఎంపీపీ పురం నవనీత రవీ ముదిరాజ్, వైస్ ఎంపీపి విట్టల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పంజా బిక్షపతి, నీరు గంటి ఆంజనేయులు, సర్పంచ్ పూల అర్జున్, మాధవరెడ్డి,రేణు కుమార్, పంచాయతీ రాజ్ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఘాతకంతో మహిళ మృతి

చేవెళ్ల..జూలై 22 (వాయిస్ టుడే)విద్యుత్ షాక్ తగిలి మహిళా మృతి చెందిన ఘటన శంకర్పల్లి మండల మోకిల %ూా% పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోకిల గ్రామ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తారా నేవారే, భర్త ఉమేష్ నేవారే నీటి సంపులో నీళ్లు తీసుకుని వెళు ్తండగా, విద్యుత్ వైర్ తెగి పడి ఉండగా, ఆమె చూడకుండా తొక్కడంతో షాక్ తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కమ్మర్పల్లి నుండి చిన్న చికోడ్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఇంజనీరింగ్ పరిశీలించారు

దుబ్బాక (వాయిస్ టుడే)న్యూస్ జూలై 22, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం కమ్మర్పల్లి నుంచి చిన్నచికోడు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించి ఇంజనీరింగ్ ఉన్నత అధికారి విజయ ప్రకాష్ మరియు %ూాజు్రా= =అఓజుఅ% తెలియజేయగా ఈరోజు %ణజు్రా=% రోడ్డును పరిశీలించారు రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉండడం వలన ప్రజలు తరచు ప్రమాదాలకు గురవుతున్నారని అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి తక్షణమే రోడ్డు మరమాతు పనులను ప్రారంభించాలని %వీూజ% ఎల్.రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు ఈ రోజున కమ్మర్పల్లి నుంచి చిన్న చీకోడ్ వరకు రోడ్డును పరిశీలించారు. వారం లోపలనే పనులు ప్రారంభం పోతాయని చెప్పడం జరిగింది వాతావరణము అనుకూలిస్తే మన రోడ్డు పనులు ప్రారంభమై త్వరలో పూర్తి అవుతావు ప్రజలకు అనువైన రోడ్డు అందుబాటులోకి వస్తుందని తెలియజేస్తూ స్పందించిన %వీ% కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు ఇంజనీరింగ్ అధికారులకు %వీూజ% ఎల్.రాంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ం

కొలికపూడికి స్వాగతం పలికి పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన సామాజిక ఉద్యమకారులు, వేమూరి

మునగాల 22 జులై (వాయిస్ టుడే) నేడు హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ని అమరావతి నే కొనసాగించాలని పాదయాత్ర చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు కొలికపూడి శ్రీనివాసరావు కు మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ నరసింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ద్వారకా నగర్ వద్ద స్వాగతం పలికి. సంఘీభావం తెలిపారు. తదుపరి సత్యనారాయణ మాట్లాడుతూ అమరావతి రాజధాని కొరకు ఇప్పటికే రైతులు స్వచ్ఛందంగా ముప్పయి మూడు వేల ఎకరాల భూమిని ఇచ్చి నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నో నిరసనలు దీక్షలు పాదయాత్రలు చేస్తు మహిళలు చిన్నారులు కూడా దీక్షలో పాల్గొన్నారు. అదే విధంగా శ్రీనివాసరావు కూడా సుదీర్ఘ పోరాటం చేస్తూ గత నాలుగు రోజులుగా పాదయాత్ర చేస్తూ నేడు మునగాల కు విచ్చేసిన ఆయన యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోలి పూర్ణ శంకర్ బారి లక్ష్మయ్య కనగాల రవి మొలుగూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.